విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 07, డిసెంబర్ 2024

కూలిన మట్టి మిద్దె

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నవంగలి గ్రామంలో గత మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు మట్టి మిద్దె కూలిపోయింది. గ్రామానికి చెందిన ఓబులరెడ్డికి చెందిన మట్టి మిద్దె శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. ఇంట్లో ఎవరు నివాసం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గతంలో ఇదే ఊర్లో మట్టి మిద్దె కూలి నలుగురు మృతి చెందడంతో అధికారులు అప్రమత్తమై కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లను ఖాళీ చేయించడంతో మిద్దెకూలిన ఎలాంటి ప్రమాదం జరగలేదు.

తాగునీటికి విద్యార్థుల ఇక్కట్లు

- మంచి నీటిని బాటిల్లతో ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటున్న వైనం
- పట్టించుకోని అధికారులు..

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని తాగునీటిని మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలను వెచ్చించిన్న ప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం విద్యార్థులకు ఆటు నాణ్యమైన భోజనాన్ని, ఇటు త్రాగడానికి మంచి నీటిని ఏర్పాటు చేయలేక పోతున్నారు. మండలంలోని చిలకలూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 30 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల రూపురేఖలను మార్చే దిశగా గతంలో నాడు నేడు కింద ఎంపిక చేసి లక్షరాది రూపాయలను మంజూరు చేశారు. అధికారుల నిర్లక్ష్యమా, గ్రామస్తుల పంతమా ఏది ఏమైనా పాఠశాలకు ఏర్పాటు చేయవలసిన ప్రహరీ గోడ నిర్మాణం, విద్యార్థులకు త్రాగు నీటిని అందించే ప్లాంటును ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ఇంటి వద్దకు వెళ్లి మంచి నీళ్లను తాగేందుకు బాటిళ్లలో నింపుకొని పాఠశాలకు తెచ్చుకుంటున్న దుస్థితి గ్రామంలో ఏర్పడింది. పాఠశాలకు కావలసిన సౌకర్యాలను అధికారులు ఇప్పటివరకు ఏర్పాటు చేయక పోవడంతో నాడు నేడు కింద మంజూరు చేసిన నిధులు ఏమయ్యాయో అంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో విద్యార్థులకు త్రాగు నీటి వసతిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అందరి సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో సచివాలయం వద్ద "మీ భూమి, మీ హక్కు" పేరుతో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూముల అక్రమాలపై చేసిన అరాచకాలను అడ్డుకునేందుకే నేడు రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి, వారి సమస్యలను పరిష్కరించాలన్నదే ఈ రెవెన్యూ సదస్సుల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల పరిష్కారం కోసం ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఒక్కో ఐఏఎస్ ను నియమించిందని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులు 33 రోజుల పాటు, ఒక్కో గ్రామంలో జరుగుతాయని, గ్రామ సచివాయ సిబ్బంది, పంచాయితీ సెక్రటరీ స్థానిక రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలకు సంబంధించి ఏ రెవెన్యూ సమస్య ఉన్నా, ఈ సదస్సులో వారికి న్యాయం జరిగేలా చూడాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి గ్రామం చేరుకోగాని ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి, బండి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఆర్డీవో, ఎమ్మార్వో నారాయణరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ , సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్ సిఐ ప్రవీణ్ కుమార్ గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళ్లర్పించిన ఇరిగెల సోదరులు



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి, తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి ఇరిగెల బ్రదర్స్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి తన నేతృత్వంలో మంచి పాలన అందించే విధంగా రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమంగా రాజ్యాంగ ఫలాలు అందాలని రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయంగా జీవించే హక్కు కల్పించారన్నారు. బి.ఆర్ అంబేద్కర్ కృషిని, త్యాగాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని సమాజంలో ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ అంబేద్కర్‌ని స్మరించుకుంటూ ఆయన యొక్క ఆశయాల కోసం ఆయన కలలు గన్న సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంవీనగర్ సొసైటీ అధ్యక్షులు గంగవరం ఆదిత్య చంద్రారెడ్డి, ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు దాలు రత్నమయ్య, టౌన్ ఇంచార్జ్ మహబూబ్ హుస్సేన్, రంగస్వామి, సజ్జల నాగేంద్ర, మిద్దె రాంపుల్లయ్య, తిమ్మరాజు యాదవ్, అక్కల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దస్తగిరి స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఇరిగెల సోదరులు : ఆళ్లగడ్డ పట్టణంలోని ఎం.వి నగర్ నందు దస్తగిరి స్వామి దర్గా కందూరు కార్యక్రమానికి ఇరిగెల సోదరులు హాజరయ్యారు. వార్డు కౌన్సిలర్ దూదేకుల గురుమూర్తి, కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి, జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి హాజరై దస్తగిరి స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

చింతల కుంటకు నీరు అందిస్తా..

విశాలాంధ్ర-డోన్ : ఉంగరాణిగుండ్ల గ్రామం దగ్గర ఉన్న చింతల కుంటకు హంద్రీనివా ద్వారా నీరందించి రైతులకు సాగుకు, ప్రజలకు త్రాగడానికి నిరందిస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం డోన్ మండల పరిధిలోని ఉంగరానిగుండ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. సమస్యల కోసం సంబంధించిన అర్జీ పత్రాలను పొందిన తహశీల్దార్ నాగమణి,స్పెషల్ ఆఫీసర్ రఘురాం స్వీకరించారు. ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన పైన పటారం లోన లొటారం అన్న విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని విమర్శించారు. అసంపూర్ణంగా ఉన్న పనులను పూర్తి చేసినట్లు చూయించుకున్న బుగ్గన ప్రజలను మాయ చేశారని అందువల్లే తమకు ప్రజలు పట్టం కట్టారని కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మంత్రికి మొరపెట్టుకున్నప్పటికీ ఉంగరాని గుండ్ల గ్రామ ప్రజల సమస్యను నెరవేర్చనందన గ్రామ నాయకులు తన దృష్టికి సమస్య తీసుకొచ్చారన్నారు.గుండ్రేవుల ప్రాజెక్టుకు సంబంధించిన వ్యయాన్ని ప్రభుత్వం ద్వారా ఆమోదింప చేసి రైతులకు మేలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్యాపిలి మండలంలో జలదుర్గం,ప్యాపిలి పట్టణం, బేతంచర్ల మండల ప్రజానీకానికి ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రజల చెంతకు చేరుస్తామని పేర్కొన్నారు. ఉంగరాని గుండ్ల గ్రామ పరిధిలో ముస్లిం మైనారిటీల, ఎస్సీల స్మశాన వాటిక లకు రహదారి లేదని ప్రజలు తెలపడంతో ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడని, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సమాజంలో అణగారిన పేద, వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు..

విశాలాంధ్ర-డోన్ : దేశవ్యాప్తంగా జరిగిన రైల్వే ట్రేడ్ యూనియన్ ఎన్నికలు ఎటువంటి అవాంఛనయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినందుకు, డోన్ డివిజన్ రైల్వే మజ్దూర్ యూనియన్ సెక్రటరీ అహ్మద్ భాషా శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. డోన్ డివిజన్‌కు సంబంధించిన రైల్వే ఎన్నికలు ప్రశాంతంగా జరిపించినందుకు డోన్ డిఎస్పి శ్రీనివాసులు, టౌన్ సిఐ ఇంతియాజ్ భాష, రూరల్ సీఐ సీఎం రాకేష్‌కి, ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి, రైల్వే జి ఆర్ పి, ఆర్పిఎఫ్ సిఐలు, ఎస్ఐలకు, ఎన్నికల అధికారులకు సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్రేడ్ ఎన్నికలలో మజ్దూర్ యూనియన్ అఖండ మెజార్టీతో గెలుస్తుందని డోన్ బ్రాంచ్ సెక్రటరీ అహమద్ భాషా ఆశా బావ వ్యక్తం చేశారు. ఎన్నికల సమయం ముగిసిన తర్వాత అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ కు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్,ట్రెజరర్ నాగరాజు,వైస్ చైర్మన్ నజీర్,దామోదర్ రెడ్డి,భాష, జయకృష్ణ, శేఖర్, మధు, శంకర్, పరమేష్, రమేష్, తదితర మజ్దూర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పండుగల పేరెంట్స్ మీట్

విశాలాంధ్ర-అవుకు : రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం కార్యక్రమాన్ని పండుగలు నిర్వహించాలి అని మండల విద్యాధికారులు శ్రీధర్ రావు, వెంకటేశ్వర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో భారీ సమావేశాన్ని పండుగలాగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొంటారని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని అన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఆర్జీఎం విద్యార్థులు

విశాలాంధ్ర - పాణ్యం : 10వ రాష్ట్ర స్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆర్జీఎం విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7 నుండి 11 వ తేదీ వరకు తూర్పు గోదావరి జిల్లా మార్టూరు లో జరిగే 10వ ఏపి సీనియర్ పురుషుల, మహిళల రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఈసీఈ విద్యార్థిని తన్మయి, సి ఎస్ఈ విద్యార్థి నీలు నవ్య, జయశ్రీ, రాజేశ్వరి పాల్గొంటారన్నారు. మార్టూరు ఎస్వీ హైస్కూల్‌లోని ద్వారంపూడి బసివిరెడ్డి క్రీడా మైదానంలో జరిగే బాస్కెట్ బాల్ పోటీల్లో తమ విద్యార్థులు ఎంపిక య్యారని తెలిపారు. విద్యార్థులు ఈ పోటిల్లో సత్తా చాటుతారని, ఆశా భావం వ్యక్తం చేస్తూ, శిక్షణ ఇచ్చిన కళాశాల స్పోర్ట్స్ విభాగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ వెంకటేష్,పిడి వెంకటేశ్వర నాయక్, స్టూడెంట్ కన్వీనర్ గణేష్ పాల్గొన్నారు.

పొలం రస్తా సమస్య పరిశీలన..

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని చెన్నూరు గ్రామ పొలిమేర పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుండి పొలం రాస్తా కోరకై రైతులు అర్జీలు పెట్టుకోవడమే కాకుండా తిరిగి నేటి రెవెన్యూ సదస్సులో సైతం పొలం రాస్తా విషయమై అర్జీలు ఇవ్వడంతో తాసిల్దార్ పుష్పకుమారి, సర్వేయర్ మల్లయ్య వీఆర్వో మల్లెసప్ప ఆధ్వర్యంలో పొలం రాస్తాను పరిశీలించారు. ఇరువురి రైతుల అభిప్రాయాలను స్వీకరించి ఇరువురు రైతులు గొడవలకు దిగకుండా ఉంటే చట్టపరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తాసిల్దారు తెలియజేశారు. పొలం రాస్తా సమస్యను నంద్యాల ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లి ఉన్నతాధికారి ఆదేశాల మేరకు రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.

బడివైపు ఓ అడుగుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు నేడు జరగబోవు మెగా పేరెంట్స్, టీచర్స్ బడివైపు ఒక అడుగు తల్లిదండ్రులతో ముచ్చట్లు మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ సహకారం అవసరం కార్యక్రమానికి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం. నాగరాజు, విద్య కమిటీ చైర్మన్ సిహెచ్ శివకుమార్, పిఈటీ దేవానంద్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు. నంద్యాల జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏడి కృష్ణమోహన్ చేతుల మీద విడుదల చేశారు.ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివ బాలకృష్ణ, మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు సుశీలమ్మ, డి.శ్రీనివాసులు, తులసమ్మ మెడికల్ కాలేజ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర - నందికొట్కూరు : కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ సూచనలతో శుక్రవారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో అకస్మికంగా జరిపిన దాడులలో నాటుసారా అమ్ముతున్న, షికారి రాజేష్(24) వద్ద, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ రామాంజనేయులు తెలిపారు. ఈ దాడులో హెడ్ కానిస్టేబుళ్లు శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుళ్లు శివన్న, మధు ప్రసాద్, సంధ్యారాణి పాల్గొన్నారు.

పంట నమోదు త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర - వెలుగోడు: రైతు సేవ కేంద్రంను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ రబీలో రైతులు సాగుచేసిన పంటల వివరాలు ఈ పంట నమోదు ను త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఎ వో ఆదేశించారు. రబి పంట భీమా కొరకు రైతులు ప్రీమియం చెల్లించి పంట బీమా సదుపాయం పొందాలని రైతులను కోరారు. పంట నమోదు మరియు పంట బీమా యొక్క విశిష్టత ఉపయోగాలు తెలియజేశారు.ఏఈఓ సుధారాణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ నాగమణి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో డిసెంబర్ 12వ తేదీ నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఈనెల 8వ తేదీ లోపల ఆంధ్ర చెస్ అసోసియేషన్ వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు గడువు పెంచారు. 12 వివిధ వయసు కేటగిరీలలో పోటీలు నిర్వహించబడతాయని, వయసు ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలన్నారు. ఒక్కొక్క విభాగంలో పదవ స్థానం వరకు విజేతలుగా నిలిచిన వారికి మొత్తం 12 విభాగాల్లో 120 మందికి ట్రోఫీలను నంద్యాల లయన్స్ క్లబ్ యూత్ వింగ్ వారి సహకారంతో అందజేయడం జరుగుతుందని, క్రీడాకారులకు భోజన వసతిని ఎన్.ఆర్.జి చెస్ అకాడమీ గౌరవాధ్యక్షులు, బేతంచర్ల పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ రాజేష్ కల్పిస్తున్నారు. నంద్యాల ప్రాంత చదరంగం క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవికృష్ణ, రామసుబ్బా రెడ్డిలు కోరారు. ఇతర వివరములకు 9010451585 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

రూ.8 లక్షలతో సీసీ రోడ్లు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని చిలకలూరు గ్రామంలో ఉపాధి హామీ శాఖ సంయుక్తంగా ఎనిమిది లక్షల రూపాయల నిధులతో నూతన సిసి రోడ్లను వేయడం జరుగుతుందని పిఆర్ఏఈ కమాల్ సాహెబ్ తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామస్తులు సిసి రోడ్లను వేయాలంటూ ఫిర్యాదులు చేయడంతో గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ముల్లా రజాక్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధులలో సిసి రోడ్ల ఏర్పాట్లను చేపట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పల్లె పండుగ కార్యక్రమాన్ని గ్రామాలలో నిర్వహించి గ్రామానికి అవసరమైన అంతర్గత రహదారులను ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈయన వెంట సచివాలయం ఇంజనీర్లు, గ్రామ పెద్దలు ఉన్నారు.

సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మంత్రి

ప్రత్యేక ఆకర్షణగా సినీతార..

విశాలాంధ్ర- నంద్యాల అర్బన్: తెలంగాణ, ఒడిస్సా రాష్ట్రాలలో అతి పెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ షాపింగ్ మాల్ ను నంద్యాలలో ఘనంగా ప్రారంభించారు. స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిదిగా హాజరై ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నంద్యాలలో నూతనంగా షాపింగ్ మాల్ రావడం చాలా సంతోషంగా ఉందని సిఎంఆర్ షాపింగ్ మాల్ 39వ బ్రాంచ్‌ను నంద్యాలలో ఏర్పాటు చేయడం చాలా శుభసూచికమని ఆయన అన్నారు. సీఎంఆర్ ఫౌండర్ అండ్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తమ 39వ షోరూంను నంద్యాలలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎంఆర్‌లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమకు కావలసిన అన్ని రకాల వేడుకలకు సీఎంఆర్ తగువిధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబం అంతటికి నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం సీఎంఆర్ ప్రత్యేకత అన్నారు. ప్రముఖ సినీతార కృతి శెట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించారు. అభిమానులతో సెల్ఫీలు దిగి తమ ఫ్యాన్స్ ను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి, టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల డిఎస్పి, డాక్టర్ విజయ్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞాతంలో ఉన్న నాగరాజు సమస్య పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: అజ్ఞాతంలో ఉన్న నాగరాజును పోలీసు అధికారులు పిలిపించి అతడి సమస్యను పరిష్కరించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్ ప్రకటనలో కోరారు. నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ లో నివాసముంటున్న నాగరాజు కుటుంబం రెండు రోజుల క్రిందట తాను అద్దెకిచ్చిన దుకాణంలోని వ్యక్తిని అద్దె అడిగితే బెదిరిస్తున్నారని మాకు ప్రాణహాని ఉందని మాకు న్యాయం జరగడం లేదని సెల్ఫీ వీడియో తీసి అజ్ఞాతంలోకి వెళ్లిన వారి ఆచూకీ తెలుసుకొని పిలిపించి మాట్లాడి న్యాయం చేయాలని ఆయన కోరారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత రోజు రోజుకి దోపిడీలు, దొంగతనాలు, రౌడీయిజం, హత్యలు అధికమయ్యాయని అన్నారు. అలాగే వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలతో ప్రజలను జలగల్లాగా పీల్చి పిప్పి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. చిన్నపిల్లలపై అత్యాచారాలు వివాదాల్లో రాజకీయ నాయకులు తెలుసు అంటూ ఎదుటివారిని బెదిరించడం జరుగుతుందన్నారు. ఇలా సమస్యలు అధికమవుతున్నాయి గానీ తగ్గడం లేదు అన్నారు. నంద్యాల అంటే మంచి గుర్తింపు కలదు నంద్యాల ప్రశాంతతకు మారుపేరని నంద్యాల ప్రశాంత వాతావరణంలో ఉండాలంటే పట్టణంలో ఉన్న 42 వార్డులలో పోలీసు, ఇంటలిజెన్స్, సీసీ కెమెరాల నిఘా ఉండి పైస్థాయి అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలతో ఒక పీస్ కమిటీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పటి కాల్ మనీ రౌడీయిజం దొంగతనాల గురించి చర్చించుకుంటే కొంతవరకు సమస్యలు తగ్గుతాయని భావిస్తున్నాను అన్నారు. ఇప్పటికైనా సెల్ఫీ వీడియో తీసి అజ్ఞాతంలోకి వెళ్లిన ఆర్యవైశ్యుడు నాగరాజు కుటుంబాన్ని పిలిసి న్యాయం చేయాలని, రోజులు గడిచే కొద్దీ నాగరాజు కుటుంబం మనస్తాపానికి గురి అయ్యి తప్పుడు నిర్ణయం తీసుకొని ఏదైనా జరగరానిది జరిగితే నంద్యాలకు మళ్ళీ మచ్చ ఏర్పడుతుందని దానివల్ల రాష్ట్రవ్యాప్తంగా నంద్యాలకు చెడ్డ పేరు వస్తుందని ప్రసాద్ పేర్కొన్నారు.

అధికారులపై ఆగ్రహించిన కలెక్టర్

- గ్రామంలో పారిశుద్ధం నిర్వహించలేదని అధికారులపై ఆగ్రహం
- రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించండి
- అధికారులు గ్రామాలపై దృష్టి పెట్టండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర - గడివేముల : మండలంలోని తిరుపాడు గ్రామంలో శుక్రవారం నాడు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాల్గొన్నారు. గ్రామంలోని పారిశుద్ధం నిర్వహించలేదని ఈవో ఆర్ డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో అధికారులు దృష్టి పెట్టి పారిశుద్ధం నిర్వహించాలన్నారు. గ్రామ ప్రజలకు సీజన్ వ్యాధులు రాకుండా చూడాలన్నారు. అనంతరం జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి సమస్యలను తెలుసుకొని దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులో వచ్చే అర్జీల సమస్యలను పరిష్కరించి భూ సమస్య లేని గ్రామాలే రెవెన్యూ సదస్సు లక్ష్యం అన్నారు.రెవెన్యూ సదస్సులో గ్రామంలోని ప్రజలు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ చెందిన ఇద్దరు రైతులు గత పది సంవత్సరాల నుండి పొలం సాగు చేసుకుంటున్నామని మాకు పట్టా ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ విషయాన్ని స్పందిన జిల్లా కలెక్టర్ వాగు పరంబోకు పొలాన్ని పట్టా ఇవ్వరు అని ఉన్నంతకాలం సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు ఖాతా నెంబర్ 2 లక్షలు పడిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిఅధికారులను ఆదేశించారు. గ్రామంలో వీధిలైట్లు సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కు సూచించారు. అర్హులైన వారి పింఛన్లు అందించాలన్నారు. గ్రామానికి చెందిన యువకులు తిరుపాడు గ్రామంలో బస్సు స్టేజిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. బస్సు స్టేజ్ లేకపోవడంతో 15 రూపాయలు అయ్యే ఖర్చుని 30 రూపాయలు వసూలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని ఆర్టిసి వారితో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తారని తిరుపాడు గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. రెవెన్యూ సదస్సులో 22 దరఖాస్తులువచ్చాయని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు.

సాంకేతిక ఉత్పాదకత పెరగాలి : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పేద ప్రజలకు ఉపాధి కల్పించేలా సాంకేతికతో కూడిన ఆవిష్కరణలు రూపొందాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణం ఈఎస్ఐ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్ -2024 వేడుకల్లో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో పాటు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఎస్వియు రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎ.నిర్మల్ కుమార్ ప్రియ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులలో అణగారిన ప్రతిభ వెలికి తీయడానికి ఈటెక్ ఫెస్ట్ దోహదపడుతుందన్నారు. ఈ టెక్ ఫెస్ట్‌లో 12 పాలిటెక్నిక్ కాలేజీల నుంచి 96 ప్రాజెక్టులపై 324 మంది విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలు విద్యార్థులు చర్చించుకోవడానికి చక్కటి వేదిక అయిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు అబ్బురపరిచాయని మంత్రి అన్నారు. సాంకేతిక పరమైన విద్యను ప్రోత్సహించడం ద్వారా టెక్స్టైల్ పార్కులు, లెదర్ పార్కులు, వ్యవసాయ ఉత్పత్తులు, తదితర రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు ఉత్పాదకత పెరిగి వృద్ధి రేటు సాధ్యమవుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాలకు, ఇతర మౌలిక వసతులకు వచ్చే బడ్జెట్లో నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సమాజంలో వున్న వ్యక్తుల జీవన ప్రమాణాలు పెంపొందించే దిశలో సాంకేతిక ప్రాజెక్టుల ఆవిష్కరణలు ఉండాలన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 07, డిసెంబర్ 2024

పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాన్ని మంజూరు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : అర్హులైన పేద ప్రజలందరికీ పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని సీపీఐ కర్నూలు రూరల్ శాఖ కార్యదర్శి జి.సురేంద్రయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ రూరల్ శాఖ ఆధ్వర్యంలో పసుపుల గ్రామంలోని సచివాలయం-1 దగ్గర ధర్నా నిర్వహించి అనంతరం వీఆర్వోకి వినతిపత్రం అందచేశారు. ఈ ధర్నా నుద్దేశించి సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా వెంటనే పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల స్థలాలు ఉండి పట్టా లేనివారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు నివాసయోగ్యంగా లేవన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ గృహ నిర్మాణం కోసం ఇస్తున్న రూ.1,80,000 సరిపోవడం లేదని, గృహ నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఉచితంగా ఇసుక, ఐరన్ ,సిమెంటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ. నాయకులు రాముడు, మల్లికార్జున, రాజు, పద్మ, పాల్గొన్నారు.

మిర్చి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - కౌతాళం: రైతులు పండించిన మిర్చి పంటను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతన్న ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం రైతు సంఘం ఆధ్వర్యంలో దెబ్బతిన్న మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా తిమ్మయ్య మాట్లాడుతూ రైతులు లక్ష రూపాయల పెట్టుబడితో మిర్చి పంటను పండించగా వైరస్ దెబ్బతో పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఎకరాకు కేవలం 10 క్వింటాళ్లు పంట దిగుబడి వస్తుందన్నారు. మరోవైపు ఆశించిన ధర లేకపోవడంతో రైతులు అప్పుల పాలు కావలసి వస్తుందన్నారు. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అప్పుల బాధను తట్టుకోలేక ఆత్మహత్య పాల్పడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మద్దతు ధర రూ.25 వేలు క్వింటాళ్లతో ప్రభుత్వమే కొనుగోలు చేసి, మిర్చి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతన్నను ఆదుకుంటానని హామీ ఇచ్చిన నేటి వరకు హామీ అమలకు నోచుకోలేదని విచారం వ్యక్తం చేశారు. కౌతాళం, కోసిగి మండలాలు కరువు మండలాలుగా ప్రకటించిన ఇప్పటివరకు కరువు నివారణ చర్యలు చేపట్టకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పూర్తి రుణమాఫీని రాష్ట్రంలో కూడా అమలు చేసి రైతన్న ను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని లేని యెడల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆనంద్, మండల కార్యదర్శి ఈరన్న ,కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటిపై సందిగ్ధం

ముంచుకొస్తున్న ప్రమాదం

- సమస్యను పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిన మున్సిపల్ ఇంజనీర్

విశాలాంధ్ర - ఆదోని : 160 ఏళ్ల చరిత్ర కలిగిన ఆదోని మున్సిపాలిటిలో తాగునీటి రూపంలో ప్రమాదం ముంచుకొస్తోందని చెప్పవచ్చు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ సిమెంట్ బెడ్డు జారు కోవడంతో ట్యాంక్‌లో నీటి మట్టంను తగ్గించు కోవడం జరిగింది. 3100 మిలియన్ లీటర్ల(ఎం.ఎల్) నీటి సామర్థ్యం వున్న ఎస్ఎస్ ట్యాంక్‌లో ఓ భాగం దెబ్బ తినడంతో ప్రస్తుతానికి కేవలం 1400ఎంఎల్ నీటిని మాత్రమే నిలువ వుంచారు. ప్రతి రోజు పట్టణ ప్రజలకు 25ఎం.ఎల్ నీటిని విడుదల చేస్తున్నారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్‌లో ప్రస్తుతం 50 రోజులకు సరిపడే నీరు మాత్రమే నిల్వ వుందని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తులు చేపట్టిన, ఆదోని రాజుల నుండి మంచినీటిని సరఫరా చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి నిధుల కోసం కౌన్సిల్‌లో పెట్టిన అంశాన్ని కౌన్సిల్‌లో ఆమోదం తెలపకపోవడంతో ఎల్లెల్సీ కాలువ నుండి రాజులకు నీటిని పంపింగ్ చేయడం లేదు. రాజులలో దాదాపు 1200 నుండి 1300 ఎమ్మెల్ నీటిని నిల్వ చేసుకోవచ్చు. మార్చి 31వ తేది వరకు తుంగభద్ర నుండి ఎల్లెల్సీ కాలువకు నీరు విడుదల అవుతోంది. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తు పనులు రెండు నెలల కాల వ్యవధిలో పూర్తి చేసుకొని, మరల పంపింగ్ మొదలు పెడితే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్‌లో పూర్తి స్థాయి మట్టం వరకు నీటిని నిల్వ వుంచి నీటి ఎద్దడి నుండి ప్రజలను కాపాడుకోవచ్చు. అయితే ఇప్పటి వరకు ఎస్ఎస్ ట్యాంక్ పనులకు సంబంధించిన టెండర్, పనులు మొదలు పెట్టనేలేదు. 100హెచ్‌పీ 6 మోటార్లతో ప్రతి రోజు 50 ఎమ్మెల్ నీటిని పంపింగ్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికి, నీటిని పంపింగ్ చేయలేని స్థితిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ ముందస్తుగా మరమ్మత్తులు చేయించకపోతే నీటి కోసం కోటి కష్టాలు ఆదోని ప్రజలకు తప్పేలా లేవని చెప్పొచ్చు. మున్సిపల్‌లో జరుగుతున్న అన్ని విషయాలపై ఎమ్మెల్యే ఆరా తీయకపోవడం, ఇంజనీరింగ్ సెక్షన్‌లో కొంత మంది అధికారులు వాస్తవాలను ఎమ్మెల్యేకు తెలుపకపోవడం, అభివృద్ధి, అత్యవసరమైన అంశాలను కౌన్సిల్‌లో వాయిదాలు వేయడంతో ప్రజలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండ ముందస్తు చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే, చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రత్యేక చొరవ తీసుకొని బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ పనులు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు, మేధావులు, సమాజసేవకులు, యువత డిమాండ్ చేస్తున్నారు. ఆదోని మున్సిపల్ ఇంజనీర్ ఆరోగ్య రిత్యా నెల రోజుల పాటు సెలవు పెట్టి వెళ్లినట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

జిల్లాలో రెవెన్యూ సదస్సుల సమాచారం..

విశాలాంధ్ర - ఎమ్మిగ నూరు: నేడు జరుగు తున్న భూ తగాదాలకు కారణం గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పి దాల వల్ల ప్రజలు నరక యాతన పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం గుడికల్లు గ్రామ ంలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీతోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారంకు ఈ రెవెన్యూ సదస్సులు పెట్టడం జరిగిందన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని రైతులు, ప్రజలు రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని డీపీవో, స్పెషల్ ఆఫీసర్ విజయ భాస్కర్ కోరారు. చిన్న హ్యాటలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, ఈవోపీఆర్డీ చక్రవర్తి, సర్పంచ్ డీఎస్ హేసనుల్లా, వీఆర్వోలు ప్రహల్లాద, దామోదర్, గ్రామ కార్యదర్శి నాగరాజు, రాజశేఖర్ గౌడ ప్రజలు, రైతులు పాల్గొన్నారు,

విశాలాంధ్ర-గూడూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కె.రామాంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని చనుగొండ్ల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ సబీయ పర్వీన్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లోకేశ్వర్ రెడ్డి, సర్వేయర్ బాల నాయక్, వీఆర్వోలు జయరాముడు, సౌజన్య, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర - ఆస్పరి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ గ్రామ సదస్సులను రైతులు, ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆలూరు తాలూకా టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోనే తంగరడోణ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పాల్గొన్నారు. మండల నోడల్ అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ నాగేశ్వరరావు, తాసిల్దార్ శివ శంకర్ నాయక్, వీఆర్వో రామాంజిని, ఎంపీటీసీ రహీంతుల్లా, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, నాయకులు సతీష్ కుమార్, యుగంధర్, మల్లేశప్ప, మునిస్వామి, రుస్తాం, దేవాదాయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని, సమస్యలను తీర్చుకోవాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సి బెలగల్ లో నిర్వహించిన రెవిన్యూ గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డితో పాటు డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తం, సర్వేయర్ నాగభూషణం ఆయా గ్రామాల వీఆర్వోలు తదితర అన్ని శాఖల అధికారులు, టీడీపీ నాయకులు చిన్న తిమ్మప్ప, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, ఎంపీటీసీ వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వెల్దుర్తి: మండల పరిధిలోని సుదేపల్లె గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, రైతులు ఆఫీసులో చుట్టూ తిరగకుండా రెవెన్యూ సదస్సులో సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదేపల్లె గ్రామ నాయకులు జయరాముడు, మాజీఎంపీపీఎల్ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్, బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, రమాకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : భూమి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులలో భాగంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాల మేరకు కోడుమూరు మండల తహసిల్దార్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో అధికారులు శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులకున్న భూముల వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం ప్యాలకుర్తిలో జరిగిన రెవెన్యూ సదస్సుకు డిప్యూటీ కలెక్టర్ బీకే వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ సాలు రెడ్డి, ఎంపీడీవో రాముడు తదితర అధికారులు హాజరయ్యారు. గ్రామంలోని రైతులు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు డా.బీఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ జాతి కి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. నవ భారత నిర్మాణంలో డా.బీఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన అపార మేధావి, విద్యా వంతులు అని, త్యాగానికి, కృషికి, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, నిదర్శనం అని కలెక్టర్ కొనియాడారు. దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమ పద్ధతిలో నడుస్తున్నాయంటే దానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయం అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోటుకు మార్చండి

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : నంద్యాల చెక్ పోస్ట్ నుండి ఆత్మకూరు వైపు వెళ్లే రోడ్డులో ఉన్న కరెంట్ ట్రాన్స్ ఫార్మర్‌ను షిఫ్ట్ చేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక నంద్యాల చెక్ పోస్ట్‌లో జరిగిన రోడ్డు ప్యాచ్ వర్క్‌లను, ఆర్ అండ్ బీ రోడ్డుకు సంబంధించిన వర్కులను రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ నంద్యాల చెక్‌పోస్ట్ నుండి ఆత్మకూరు వైపు వెళ్లే రోడ్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ట్రాఫిక్‌కు అడ్డంగా ఉంది దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున వెంటనే ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను షిఫ్ట్ చేయించాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు. కర్నూలు నగరంలో "మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్"కార్యక్రమంలో భాగంగా నంద్యాల చెక్ పోస్ట్ లోని రోడ్డులో ప్యాచ్ వర్క్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి,జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య. ఆర్ అండ్ బీ, మహేశ్వర రెడ్డి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు.

ఉపాధ్యాయురాలి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆదోని క్రైం: పట్టణంలో నివాసముంటున్న ఉపాధ్యాయురాలు ఎస్ఎం భారతి (45) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని పూల బజారులో నివాసముంటున్న శివ ప్రకాష్ భార్య అయిన భారతి ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లెక్కల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె అనారోగ్యం కారణంగా గత మూడు రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా సెలవు పెట్టడం జరిగిందని తెలిపారు. భారతి ఉరేసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడుతుండగా గుర్తించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ ఎస్సై రామస్వామి తెలిపారు. మృతురాలి ఆత్మహత్యకు పరోక్షంగా ఆదోని మండలం బసాపురం గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న ఓ ఉపాధ్యాయుడి వేధింపుల వల్లనే భారతి ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు ఆరోపణలు చేయడంతో పోలీసులు ఆ ఉపాధ్యాయుడని శుక్రవారం ఉదయం అదుపులో తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. పూర్తిస్థాయిలో విచారణ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: మహిళా ఉపాధ్యాయురాలు మృతికి కారణమైన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి దస్తగిరి, జిల్లా సమితి సభ్యుడు లింగప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయు రాలుగా విధులు నిర్వహించిన భారతి మృతికి కారణమైన బసాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నబీపై క్రిమినల్ కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుడుపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారి శేఖర్, నాయకులు మోహన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

బోయ వాల్మీక సమితి మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బోయ వాల్మీకి సమితి పెద్ద కడబూరు మండల కమిటీని మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షులు రంగముని ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కంబలదిన్నె గ్రామానికి చెందిన బోయ అల్లయ్య, కార్యదర్శిగా చిన్నకడబూరు గ్రామానికి చెందిన లక్ష్మన్నలను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు పోరాటాలు చేస్తామన్నారు. బోయ వాల్మీకి కుటుంబాలకు ఎల్లప్పుడూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బోయ వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ వస్తే ప్రతి ఇంటిలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుందన్నారు. ఇందుకోసం విద్యార్థి, యువకులు, ఉద్యోగులు, రైతాంగం, మేధావులందరూ బోయ వాల్మీకి ఎస్టీ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

యలమంచి శ్రీరాములు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర- తుగ్గలి: మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ యలమంచి శ్రీనివాసులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీనివాసులు టీడీపీ కోసం ఎంతో కృషి చేశారని మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఆయన ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు. శ్రీనివాసులు మృతదేహానికి మండల టీడీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీడీపీ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి, అప్పా వేణు, నీలా ప్రసాద్, నీలా మనోహర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు గౌడ్, ఈశ్వరయ్య, రాము నాయక్‌లు పాల్గొన్నారు.

హెూంగార్డుల సేవలు ప్రశంసనీయం : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పోలీసుల సంక్షేమమే ముఖ్యమని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శుక్రవారం పరేడ్ మైదానంలో 62వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరయ్యారు. ముందుగా సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. బెలూన్లు, కపోతాలను ఎగురవేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పోలీసులతో సమానంగా హెూంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణలో మంచి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

జన సైనికుడికి ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర- ఆస్పరి : అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికుడు హనుమంతుకు రూ.25600 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం జనసేన పార్టీ మండల కన్వీనర్ అరవింద్, ఏపీ కురువ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని హలిగేర గ్రామానికి చెందిన జన సైనికుడు హనుమంతు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు హనుమంతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ.25,600 అందజేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న వారికి సాయం చేసిన వారే నిజమైన జనసైనికులు అని కొనియాడారు. కుటుంబానికి అండగా ఉంటాం అంటూ విరాళాలు అందించిన జనసైనికులకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ మండల నాయకులు శివ, సోమశేఖర్, శ్రీను, రంజిత్, మహదేవ్, హనుమేష్, వీరేష్, విష్ణు, అనిల్, అంజి, సురేష్, ప్రసాద్, వినోద్, ప్రకాష్, రంగ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంప్యూటర్ విరాళం

విశాలాంధ్ర- కౌతాళం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థి లక్ష్మణాచారి కంప్యూటర్ను విరాళంగా అందజేశారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేల్, సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయ బృందం ఆయనకు శాలువా పూలమాలలతో సత్కరించారు. సందర్భంగా లక్ష్మణాచారి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో నైతిక విలువలు కూడిన విద్యను కలిగినప్పుడే భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగగలరని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, గురువులను గౌరవించినప్పుడే ప్రయోజకులు కావాలన్నారు.

బావిలో పడి మతిస్థిమితంలేని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చిప్పగిరి : మతిస్థిమితంలేని వ్యక్తి రహదారి వెంట నడుచుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడు కుమ్మరి శంకరయ్య (65) భార్య సుమంగళమ్మ, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గత కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి రోజు రహదారులు వెంట తిరుగుతూ ఉండేవాడన్నారు. గ్రామ సచివాలయం వెనక ఉన్న బావిలో పడి మృతి చెందిన సమాచారం భార్య సుమంగళమ్మ లబోదిబోమని విలపించారు. మృతుడు కుమ్మరి శంకరయ్యకు కూతుర్లు నలుగురు, ఒక కొడుకు ఉన్నారు. ఈ పేద కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఎన్.రవిప్రకాష్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా దుకాణంలోని నాలుగు రకాల రసాయనిక పురుగుమందులను నాణ్యత ప్రమాణాల కొరకు గుంటూరు నందు అమరావతి ల్యాబ్ కు పంపించినట్లు చెప్పారు. మండలంలోని రైతులు పప్పుశనగ,జొన్నలకు ఇన్సూ రెన్స్ కొరకు ప్రీమియం కట్టుకోవాల్సిందిగా కోరారు. ప్రీమియం కట్టడానికి ఈ నెల 15వ తేది వరకు గడువు ఉంటుందన్నారు. దుకాణ యజమానులు రైతులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పార్టీ కార్యకర్తలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే దిశలో కృషి చేస్తానని టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని జి.హెూసల్లి గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడంతో గ్రామ స్థాయి కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమి గూడారు. కార్యకర్తలను ఉద్దేశించి సూరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గతంలో వైసీపీ నాయకులు చేసిన అరాచకాలకు విసిగు చెంది, టీడీపీ సభ్యత్వ నమోదు చేయడానికి గ్రామానికి రావడంతో పెద్ద ఎత్తున తరలి రావడం ఎంతో ఆనందదాయకమని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏసీ శ్రీకాంత్ రెడ్డి, టీడీపీ నాయకులు సోమశేఖర్ రెడ్డి, రామచంద్ర, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర -చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు తహసీల్దారు కార్యాలయం నందు పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై పెంచిన రూ.9,412 కోట్ల విద్యుత్తు చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని ఆలూరు కాంగ్రెస్ కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

పరిష్కారం కొరకే గ్రామ రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - తుగ్గలి: గ్రామంలో ప్రజల భూ సమస్యల పరిష్కారం కొరకే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సద స్సులను నిర్వహి స్తుందని తుగ్గలి తహశీల్దార్ రమాదేవి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో గ్రామ సచివాలయ కార్యాలయ ఆవరణలో మండల తహశీల్దార్ రమాదేవి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సీపీఐ నాయకులు నాగరాజు, మహబూబ్ బాషలు మాట్లాడుతూ గ్రామ ప్రజల భూమి సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. గ్రామంలోని 238 సర్వే నంబర్ ఉన్న హిందూ స్మశాన వాటికలో కొలతలు వేయించి హిందూ స్మశాన వాటికను హిందువులకే శాశ్వతంగా చెందే విధంగా మండల రెవెన్యూ అధికారులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరయ్య,డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ప్యాపిలి రిజిస్ట్రార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రామచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -చిప్పగిరి: గ్రామాలలోని రైతుల భూ సమస్యలు గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవాలని ఇంచార్జీ తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రామదుర్గం గ్రామం నందు గ్రామ రైతుల సదస్సును గ్రామ రెవెన్యూ కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, జూనియర్ అసిస్టెంట్ వీరేష్, గ్రామ రెవెన్యూ కార్యదర్శి ఆంజనేయులు, వన్నూరు, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందవరం: గ్రామాల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి డిఎల్డిఓ రమణారెడ్డి, తహసీల్దార్ కే. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నది కైరవాడి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. డీటీ మహేష్, ఆర్ఐ జెర్మియా, సర్వేయర్ అక్బర్ బాషా, విఆర్ఓ కొండన్న, ఐటీడీపీ తాలూకా అధ్యక్షులు కురువ వీరేష్, టీడీపీ సీనియర్ నాయకులు బజారి, బెస్త నారాయణ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కృష్ణగిరి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులకు హాజరై రైతులు సమస్యలపై దరఖాస్తులు ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి నూకరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీ రాజ్, పంచాయతీరాజ్ కార్యదర్శి రవీంద్ర, వీఆర్వో శ్రీధర్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 07, డిసెంబర్ 2024

హోంగార్డుల సంక్షేమానికి అన్నివేళలా అండగా ఉంటాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లా పోలీస్ కార్యాలయం నందు 62వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొని హోంగార్డుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ "పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిశ్వార్థంగా సేవ చేస్తున్న మీకు నా జోహార్లని తెలియజేశారు. పోలీసు సిబ్బందితో పోలిస్తే హోంగార్డులకు ఎన్ని సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారని, ఈ విషయంలో నంద్యాల జిల్లా పోలీస్ శాఖ తరపున హోంగార్డులకు అభినందనలు తెలిపారు. జిల్లా లో 494 మంది హోం గార్డ్స్ శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నియంత్రణ, లా ఆర్డర్స్ డ్యూటీ, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ, దేవాలయాల యందు భద్రత కొరకు, టెక్నికల్ కెటగిరీల యందు పనిచేస్తున్నారని, పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత ఉండడం వల్ల వారితో సమానంగా హోంగార్డులు విధులను నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులున్నా ఎక్కడ రాజీ పడకుండా నిస్వార్థ సేవే మా దృఢ నిచ్చయం అనే విధంగా విధులు నిర్వహిస్తున్నందుకు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ సంక్షేమం కోసం పోస్టల్ యాక్సిడెంటల్ పాలసీని ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు 15 లక్షలు మీ కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన పెంపొందించుటకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు,ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, నంద్యాల టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ తాలూకాలో ఐదు వేల ఉద్యోగాలు ఇప్పిస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ తాలూకాలో 5 వేల మందికి ఉద్యోగాలు చూపి స్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చా రు. నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియం చేసుకొని ప్రయోజకులు అవ్వాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నా రు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్థానిక అనంత డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని కల కంటే ముందుగా తాలూకాలో 5 వేల ఉద్యోగాలు ఇప్పిస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఐటి మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి వివిధ ఐటి కంపెనీల ఆధ్వర్యంలో నేడు ఆళ్లగడ్డ పట్టణం లో జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకు అతీతంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం అవకా శాలు వచ్చేలా చూసుకుంటా మని ఎమ్మెల్యే అఖిలప్రియ హామీ ఇచ్చారు. పట్టణ శివార్ల లోని భూమా శోభా నాగిరెడ్డి వెటర్నరీ, అగ్రికల్చర్ కళాశాల వీడ్కోలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వర్గీయ భూమా దంపతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. భూమా దంపతులు స్థాపించిన ఆల్ఫా కాలేజీని పేరు మార్చి భూమా శోభానాగిరెడ్డి వెట ర్నరీ, అగ్రికల్చర్ కళాశాలగా పేరు పెట్టడం చాలా ఆనం దంగా ఉందన్నారు. మన కళాశాలలో చదువుకున్న విద్యార్థులందరికీ ఎల్లవేళలా అండగా ఉంటామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. కౌన్సిలర్ హుస్సేన్ భాష, అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి,మండల టీడిపి కన్వీనర్ హరి కుమార్ రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పారాషూట్ అలోవేరాతో పెళ్లి వేడుకకు సిద్ధంగా ఉండేశిరోజాలను పొందండి

విశాలాంధ్ర - కర్నూలు : పెళ్లి వేడుకలకు సిద్ధంగా ఉండే శిరోజాలను పారాషూట్ అలోవేరా తో పొందచ్చని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సంగీత్, మెహెందీ, గ్రాండ్రిసెప్షన్ వంటి కార్యక్రమాల నేపథ్యంలో మీరు మీ శిరోజాలను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరాఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్,కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ పోషణనుమిళితం చేసి చింపిరిని నియంత్రించడానికి, మీ జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డులేని సరళమైన ఎంపికన్నారు. అలోవెరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్యొక్క ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగా చొచ్చుకు పోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. అది మీ జుట్టును మృదువుగా చేస్తుం దన్నారు. అలోవెరా మీ జుట్టు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందిందన్నారు. దాన్ని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క తీవ్రమైన పోషణ, అలోవెరా కండిష˘నింగ్రప్రయోజనాలు చింపిరిని నియంత్రించడంలో మీకు సహాయ పడతాయి, ఫలితంగా మృదువైన, నిర్వహించదగిన జుట్టు ఏర్పడుతుందన్నారు.

నేడు తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర - వెలుగోడు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రుల సమావేశం నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుల్లయ్య తెలిపారు. మోడల్ స్కూల్ నందు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

వైభవంగా పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా చేసారు. శ్రావణ నక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామస్థులు,వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పులి వందనారెడ్డి, పులి ఓబులరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామ నరసింహారెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంచార చికిత్స జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఆసుపత్రి డీడీఓగా స్థానిక వైద్యులు అంజలిని తొలగించి తనకు బాధ్యతలను జిల్లా కలెక్టరు అప్పజెప్పారన్నారు. అనంతరం ఆసుపత్రి పరిధిలో అందుతున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో కాన్పులయ్యే వారికి ఎన్టీఆర్ బేబీ కిట్లు అందజేసే విషయంపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు అంజలి, ఇమ్రాన్, సూపర్వైజర్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

గోశాలకు ధౌడు అందజేత

విశాలాంధ్ర - బనగానపల్లె : రాష్ట్ర రోడ్ల భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి చేపట్టిన నా బనగానపల్లె నా ఆరోగ్యం అనే కార్యక్రమం గత నెల రోజుల నుంచి ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణ పరిరక్షణ పై కృషి చేస్తున్న విషయం విధితమే. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని సాదుకొట్టం గ్రామానికి చెందిన బండి వెంకటేషు సుమారు రూ.12 వేల విలువ గల తౌడును ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ద్వారా బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్రం సమీపంలోని యాగంటి బసవన్న గోశాల యాజ మాన్యులైన బుర్ర వెంకటేశ్వర్లుకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ బీసీ ఇందిర రెడ్డి ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ఎంతో శ్రమిస్తున్నారని ప్లాస్టిక్ నిర్మూలించాలనే ఆలోచనతో కొన్ని రోజుల నుంచి పోరాటం చేస్తున్నారని, అందులో భాగంగా బండి వెంకటేశ్వర్లు తౌడు అందజేయడం జరిగింది అన్నారు.

మంత్రిను కలిసిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మంగళగిరి పార్టీ కార్యాలయం లో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఐటీ మినిస్టర్ నారా లోకేష్ ను ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి, నంద్యాల విజయ పాల డైరీలో జరుగుతున్న అవినీతి గురించి మంత్రి నారా లోకేష్‌తో చర్చించారు. ఇందుకు స్పందించిన మంత్రి నారా లోకేష్ ఆళ్లగడ్డ అభివృద్ధికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, నంద్యాల విజయ పాల డైరీ లో జరుగుతున్న అవినీతిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డికి హామీ ఇచ్చారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పత్తికొండ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, దళిత సమాఖ్య నాయకులు థామస్, శ్రీనివాసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా ఉన్నాయని, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల నాయకులు నజీర్, నాగిరెడ్డి, ఆనంద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్స్ మీటింగ్‌కు పూర్వపు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనాలి

విశాలాంధ్ర - తుగ్గలి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 07న పేరెంట్స్ కమిటీ నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు రామా వెంకటేశ్వర్లు, మాలతిలు తెలిపారు. శుక్రవారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, వక్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు రామా వెంకటేశ్వర్లు, మాలతిలు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ తప్పకుండా పాల్గొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాలని తెలియజేశారు.

భూ సమస్యల పరిష్కారంకు రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - వెలుగోడు : గత వైసీపీ ప్రభుత్వం చేసిన రీసర్వే వల్ల కొన్ని తప్పిదాలు జరిగాయని తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వెలుగోడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. జిల్లా అటవీ శాఖ అధికారిణి, రెవెన్యూ సదస్సుల స్పెషలాఫీసర్ నాగమహేశ్వరి, దేవాలయాల శాఖ అధికారిని స్వర్ణముఖి, మండల సర్వేయర్ ఉపేంద్ర, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జైపాల్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, జనసేన పార్టీ అధ్యక్షుడు సాలు బాష , టిడిపి సీనియర్ నాయకులు అమీర్ హంజా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చినుకు పడితే బస్టాండంతా చిత్తడే..

విశాలాంధ్ర - హొళగుంద: మండల కేంద్రంలోని బస్టాండ్ చిన్నపాటి వర్షానికే చిత్తడి, చిత్తడిగా మారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్లో సిమెంట్ రోడ్లు వేసినప్పటికీ వర్షానికి నీరు గుంతలో నిలబడి, వాహనాల రాకపోకల వల్ల చిత్తడి చిత్తడిగా మారుతుందని వెల్లడిస్తున్నారు. బస్టాండ్ చిత్తడిగా ఉండడం వల్ల ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు చిత్తడిలోనే నడుస్తున్నారు. ఒక్కొక్కసారి చిత్తడిలో కాలుజారి కింద పడిపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోటళ్ల యజమానులు గలీజు నీటిని బస్టాండ్లో వేయడం వల్ల బస్టాండ్ అంతా అపరిశుభ్రంగా మారుతుందన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బస్టాండ్ చిత్తడిగా లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. మూడు రోజులపాటు డాక్టర్ ఎస్.దేవి దయానంద సింగ్‌చే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి రబ్బా వీరయ్య, ప్రధానార్చకులు కొమండూరి రంగనాథా చార్యులు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, మాజీ సర్పంచ్ వెంకట రామవర్మ, పారా రామచంద్ర ప్రసాద్, పురుషోత్తమ చౌదరి, ధర్మ ప్రసార ప్రముఖ్ డి. హనుమంతరావు రామలింగారెడ్డి, సీతారామి రెడ్డితో పాటు స్థానిక మహిళా భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఒకటోవ సచివాలయం నందు సిబ్బంది అధికారులతో నంద్యాల డివిజనల్ అభివృద్ధి అధికారి శివారెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పిజిఆర్ఎస్, ఏపీ సేవ, ఆధార్ క్యాంపులు, ఎంపీసీఐ,సచివాలయ సిబ్బంది హాజరు, జియో టాకింగ్, ఎంఎస్ఎంఈ, కిషోర్ బాలిక వికాసం తదితర అంశాలపై సమీక్షించారు. బనగానపల్లె సహాయ కార్మిక శాఖ అధికారిని శోభారాణి ఈశ్రమ్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్‌లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

పుత్తా నరసింహ రెడ్డిని కలిసిన ధర్మవరం సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-డోన్ : సీనియర్ టీడీపీ నాయకులు పుత్తా నరసింహారెడ్డిని ఏపిఎస్ఎస్ డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కలిశారు. శుక్రవారం కడపలో సీనియర్ టీడీపీ నాయకులు పుత్తా నరసింహారెడ్డిని, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గత వైసిపి ప్రభుత్వంలో, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో జిల్లాలోని రైతులకు అందించే విత్తనాల పరిస్థితి గురించి చర్చించారు. వారి నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. రైతులకు మేలైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-అవుకు: భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వము రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని అవుకు మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ అన్నారు. అవుకు ఇన్చార్జి తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో రామాపురంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూ సమస్యలు ఏవైనా ఉంటే అర్జీలు ఇవ్వాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రామాపురంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి ఏడు అర్జీలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంగల్ రెడ్డి, మండల సర్వేయర్ హరికృష్ణ, సచివాలయ సర్వేయర్లు, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్



విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత, మన దేశ ప్రజా స్వామ్య స్ఫూర్తిని నలుదిక్కులా వ్యాపింపచేసి, అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి, భారత రాజ్యాంగానికి ప్రాణంపోసిన ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బిజెపి నాయకురాలు మోమిన్ షబాన కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆమహనీయుని సేవలను స్మరించుకుంటూ అంబేద్కర్ విగ్రహంనికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ఈ దేశ మహోన్నత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాధారణ పౌరుడు నుండి ఈ దేశ ప్రధాని వరకు వారి హక్కులు, భాద్యతలు, నిర్వహణలు ఏడు దశాబ్దాల క్రితమే రచించి శతాబ్దాల భారతావని వ్యవస్థాపక నిర్మాణంలో తన మేధస్సు చూపి రాబోయే శతాబ్ది భారతావని నడక నడవడిక తన కలంతో నేర్పిన మహా మేధావి మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: మండలంలోని అహోబిలం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగ ఒంటరి నిత్యాన్నదాన సత్రం 2025 నూతన క్యాలెండర్ ను శుక్రవారం సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, జిల్లా సంఘం నాయకులు కోనేటి చంద్రబాబు నాయుడు, గూడూరు సంజీవ రాయుడు, రామకృష్ణ, మైలేరి మల్లయ్య, పత్తి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. సత్రం అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని చెప్పారు. అన్నివర్గాల వారికి సత్రం సేవలను అందిస్తామని చెప్పారు. తమ సంఘం అభివృద్ధికి ఐక్యమత్యంగా కృషి చేస్తామన్నారు. విద్య, రాజకీయం, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు సత్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్టుకూరు తిరుపాలు, పత్తి సూర్యనారాయణ, కసెట్టి నాగిరెడ్డి, కొల్లం పుల్లయ్య, నీలి రామారావు, శ్రీపతి ప్రసాదు, మునయ్య, సిద్ది నారాయణ, గంతి శ్రీను, శివ రాయల్, బండి రామచంద్రుడు, రాచం శెట్టి వెంకటసుబ్బయ్య, హరి ఓం కృష్ణ, శ్రీనివాసులు, ఇతర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామంతో రైతుల అభివృద్ధికి తోడ్పాటు

విశాలాంధ్ర - చాగలమర్రి : అడవులు అంతరించకుండా అందరి భాగస్వామ్యంతో రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిద్దామని పారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్,నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్ పారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్ కృష్ణమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనాలు పిలుపునిచ్చారు.శుక్రవారం డి.వనిపెంట సెక్షన్ పరిధిలోని కేపీ తాండ గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతమును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్నా అడవులను రక్షించుకుంటేనే రైతులు అభివృద్ధి చెందుతారని అన్నారు. రాయలసీమ ప్రాంతంలో దేశంలోనే అత్యంత విశాలమైన దట్టమైన అటవీ ప్రాంతం ఉందన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా 5700 హెక్టార్లలో నల్లమల అటవీ ప్రాంతం విస్తరించి ఉందన్నారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని మరింత దట్టమైన అడవి ప్రాంతముగా చేసి, రైతుల అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామన్నారు. అడవులను పెంచడం వల్ల వర్షాలు కురిసి భూగర్భ జలాలు పెరుగుతాయని, దీంతో రైతులకు సాగు నీరు పుష్కలంగా లభిస్తుంది అన్నారు. అటవీ ప్రాంత అభివృద్ధి అడవుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూర్చిందన్నారు. ఈ అటవి ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకే పరిశీలనకు వచ్చామన్నారు . వన్యప్రాణుల రక్షణ కోసం అటవీ అధికారులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. వన్యప్రాణులు సురక్షితంగా ఉంటేనే అడవి అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. సైంటిఫిక్ విధానం అమలుపరిచేందుకే నంద్యాల జిల్లా అటవీ ప్రాంతంలో జిపిఎస్ విధానాన్ని అమలుపరచడం జరిగిందన్నారు. ఆయన వెంట రుద్రవరం అటవీ క్షేత్రాధికారి నాయుడు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామకృష్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు మదన్ గోపాల్, సుభాష్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ ఆయన సేవలను కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి భారత రాజ్యాంగాన్ని నిర్మించి, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల తలరాతలు మార్చారని మురళీ కృష్ణ తెలియజేశారు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చి అత్యున్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు సమాజంలో స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని బాష, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కె.వెంకటరెడ్డి, డాక్టర్ ఎండి సుభాన్ పాల్గొన్నారు.

దేశ ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం మోడీని కలిసి పలు అంశాలపై చర్చించారు. మోడీని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మంత్రి ట్వీట్ చేశారు.
- బ్యూరో విశాలాంధ్ర

ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి బాబా సాహెబ్ చేసిన కృషిని మరువకుండా ప్రతి ఏడాది డిసెంబర్ 6వ తేదిన ఆయన వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన సాధించిన విజయాలను స్మరించుకుంటామన్నారు. సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండలంలోని ఆర్. కృష్ణాపురం, మర్రిపల్లె గ్రామాలలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులలో అర్జీలు సమర్పిస్తే వారికి 45 రోజుల లోపల న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్, భూమి సంబంధిత సమస్యలు ఉన్నవారు , మ్యుటేషన్ , క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లతోపాటు అన్ని సేవలను ప్రజలు ఉచితంగా పొందవచ్చు అన్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పనులు కావడం లేదని ఇబ్బందులు పడుతున్న రైతులు రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారులను సంప్రదించాలని వివరించారు. హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, సబ్ రిజిస్టర్ చైతన్య రాయలు, ఆర్ఐ నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు గోపిరెడ్డి వెంకట శివారెడ్డి, రఘురామిరెడ్డి, వీఆర్వోలు సంజీవరాయుడు గోవిందరెడ్డి, హసన్, కిషోర్, నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి అయితే ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా నిబంధనలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలన్నారు. హెపటైటిస్ బి, కిశోర బాలికల స్క్రీనింగ్, వ్యాధి నిరోధక టీకాల ప్రక్రియ క్రమం తప్పకుండా రెగ్యులర్‌గా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నియం త్రణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిఎస్పి, ఇతర అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో మూడు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలు, రెండు రెన్యూవల్ స్కానింగ్ కేంద్రాలు, మూడు మాడిఫికేషన్ స్కానింగ్ కేంద్రాలు, మూడు ఏ ఆర్ టి క్లినికులతో పాటు ఏఆర్టి బ్యాంకు ప్రతిపాదనలను పరిశీలించి కలెక్టర్ మంజూరు చేశారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిఎస్పి శ్రీనివాసులు, మదర్ సొసైటీ ఎన్జీవో రామారావు, డిస్టిక్ ప్రోగ్రాం కన్సల్టెంట్ సుమలత, డెమో రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.